RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక


ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



**హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి**

ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సిఎం

2లో..



## ఆధార్ డేటా సురక్షితం

**పార్లమెంటులో కేంద్రమంత్రి వెల్లడి**

ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు.

2లో..

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :75 | గురువారం 18 డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్లు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు.

## స్పీకర్ ప్రసాద్ కుమార్

# పంచతంత్రం

**ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు**

**తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్‌ఎస్ సభ్యులే**

**అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు**

**హైదరాబాద్:,మనసాక్షి:** ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ

మిగతా 2లో

**స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం**

**హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్‌ఎస్**




2లో..



## ముగిసిన పంచాయితీ

# సమరం




**మూడు విడతల్లో ఎన్నికలు పూర్తి**

**మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం**

**బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బిఆర్‌ఎస్**

**22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం**

**పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఇసి**

2లో..

- పంచాయతీ ఎన్నికల మూడో విడతలోనూ పైచేయి
- మొత్తంగా 56% సర్పంచి స్థానాలు కైవసం.. 30 జిల్లాల్లో ఆధిక్యం
- రెండో స్థానంలో భారాస
- భాజపాకు 688 సీట్లు
- తుది విడతలో 85.77% పోలింగ్
- మూడు విడతలు కలిపి 85.30 శాతం



2లో..

**మీ ప్రజాస్వామ్య ప్రయాణం**

## అభినందనీయం

సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది

ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం

# కాంగ్రెస్ పతనం ప్రారంభం

**హైదరాబాద్: ,మనసాక్షి:**రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజల తీర్పుతో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మరింత పతనం తప్పదన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. "ఆరు గ్యారంటీలు, 420 హామీల ఆశ చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వాటిని అమలు చేయకుండా ప్రతి ఒక్కరినీ మోసం చేసింది. అందుకే పంచాయతీ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారు. ఎన్నికలకు ముందు ప్రధాన ప్రతిపక్షం గురించి కాంగ్రెస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన పంచాయతీ ఎన్నికల తీర్పును చూసి ఆ పార్టీ వాస్తవాలు తెలుసుకోవాలి. ఎప్పటికైనా ప్రజల తరఫున పోరాటం చేసేది భారాసనే. అధికార దుర్వినియోగాన్ని, బల ప్రయోగాన్ని ఎదుర్కొని భారీగా పంచాయతీలను భారాసకు ప్రజలు కట్టపెట్టారు. ఇది ఆదిలాబాద్ నుంచి



అలంపూర్ వరకు ప్రతి గులాబీ సైనికుడి కళ్లలో కనిపించిన పౌరుషం. కాంగ్రెస్ పార్టీ మోసాలు, వైఫల్యాలపై తెలంగాణ పల్లె మోగించిన 'జంగ్ సైరన్' ఇది. రేవంత్‌రెడ్డి రెండేళ్లలో పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టారు.

**హామీలు నెరవేర్చనందుకే పంచాయతీ ఎన్నికల్లో ప్రజల గుణపాఠం ఇది తెలంగాణ పల్లె మోగించిన 'జంగ్ సైరన్': కేటీఆర్**

ఆరు గ్యారంటీలు, రైతుబంధు, యూరియా కోసం క్యూలు, పెన్షన్ పెంపులో మోసం వంటి అంశాలే ప్రజల ఆగ్రహానికి కారణమయ్యాయి. అధికార పార్టీ ఇంత తక్కువ స్థానాలకు పరిమితం కావడం, ప్రధాన ప్రతిపక్షం ఇన్ని పంచాయతీలు గెలవడం చరిత్రలో లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రచారం చేసినా సగం సీట్లు సాధించడానికే కాంగ్రెస్ తంటాలు పడింది" అని కేటీఆర్ పేర్కొన్నారు.



2లో..

## అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

ఫిరాయింపు ఎమ్మెల్యల తీర్పుపై కెటిఆర్

రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారన్న హరీష్ రావు




2లో..

## జీహెచ్‌ఎంసీ వార్డుల డీలిమిటేషన్

గడువును 19 వరనకు పొడిగించిన హైకోర్టు

జనాభా సంఖ్య, మ్యాపులను డొమైన్‌లో ఉంచాలని ఆదేశం



2లో..

## వరుసగా మూడోరోజూ నష్టాలు

నష్టాలతో ముగిసిన సూచీలు

# ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

## అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు

**హైదరాబాద్:,మనసాక్షి:**తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉ ండిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృధ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో



షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్‌ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం.

# కేంద్ర పథకాలపై దృష్టి పెట్టండి



అమరావతి:కేంద్ర ప్రాయోజిత పథకాలు, నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నాడు సమీక్ష జరిపారు. కొన్ని శాఖలు, కొన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం సరికాదని సీఎం చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో అన్నారు. ఖర్చు పెట్టకుండా మిగిలిపోయిన కేంద్ర నిధులను జనవరి 15వ తేదీ నాటికి ఖర్చు పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. సమగ్ర శిక్షా పథకం కింద రూ.1363 కోట్లకు రూ.1259 కోట్లు ఖర్చు పెట్టామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పెండింగులో ఉన్న నిధులను కూడా త్వరితగతిన ఖర్చు పెడతామని మంత్రి లోకేష్ చెప్పారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసి రూ.1200 కోట్లు అడిగామని సీఎంకు లోకేష్ వివరించారు . పీఎంఏవై-అర్బన్ నిధులు ఖర్చు పెట్టే అంశాన్ని పర్యవేక్షించాలనని మంత్రి కొలుసు పార్థసారధిని సీఎం ఆదేశించారు. గతంలో విజిలెన్స్ విచారణ కారణంగా పనులు నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలకు వెసులుబాటు కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. తద్వారా పీఎంఏవై -అర్బన్ ఇళ్లకు మరింతగా ఖర్చు పెట్టే అవకాశం ఉంటుందన్నారు. 'వివిధ సీఎస్ఎస్ పథకాల ద్వారా రూ. 24,513 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉండగా.. ఇంకా రూ. 6,252 కోట్ల నిధులు ఖర్చు పెట్టలేదు. ప్రభుత్వ శాఖలు కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకోవటంలో ఎందుకు వెనుకపడుతున్నాయని ప్రశ్నించారు. ఏడాది చివరిలో కేంద్రంలోని వివిధ శాఖల వద్ద నిధులు ఉండిపోతున్నాయి. వాటిని సమర్ధంగా వినియోగించుకోవాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్‌లో కేవలం 38 శాతం మాత్రమే ఖర్చు చేయడం ఏంటీ? జనవరి నాటికి పీఎంఏవై అర్బన్‌లో 75 శాతం నిధులు ఖర్చు చేస్తే అదనంగా కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోవచ్చన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ నిధులను త్వరితగతిన ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలి. జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు, రాష్ట్ర కృషి వికాస్ యోజన కింద కూడా త్వరితగతిన నిధులు వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన మిగతా నిధులను కూడా కేంద్రం నుంచి సాధించే అవకాశం ఉంటుంది. నిధులు లేక ఓ వైపు ఇబ్బందులు పడుతుంటే కేంద్ర పథకాల్లో ఉన్న నిధులను ఖర్చు చేయకపోవడమేంటీ..? ఎట్టి పరిస్థితుల్లో కేంద్రం కేటాయించిన రూ.24,513 కోట్లు ఖర్చు చేయాల్సిందే. కేంద్ర నిధులు ఖర్చు చేస్తే మరో రూ.5 నుంచి 6 వేల కోట్లు అదనంగా తెచ్చుకుందాం. ఈ ఏడాది కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రూ. 30 వేల కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకోండి. కేంద్రంలోని సంబంధిత మంత్రులతో టచ్‌లోకి వెళ్లండి. బడ్జెట్ ప్రిపరేషన్ సమయంలోనే కలిస్తే ఏపీకి అదనంగా నిధులు సాధించుకునే అవకాశం ఉంటుంది. ఈ నెలలోనే బ్జడెట్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలూ తయారీ మొదలు పెడతాయన్నారు.

63 వేల ప్రభుత్వ ఖాతాలు ఇన్ యాక్టివ్‌గా ఉన్నాయి. ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాల్లో రూ.155 కోట్ల మేర నిధులు బ్యాంకుల్లో ఉండిపోయాయి. ఆ నిధులను విత్‌డ్రా చేయించండి. బ్యాంకుల్లో ఉండిపోయిన నిధులకు సింపుల్ వడ్డీ అయినా వచ్చేలా చూడండి. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఆడిట్స్ త్వరలోనే పూర్తి కావాలి.' అని మంత్రులకు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

# వరుసగా మూడోరోజూ నష్టాలు

## నష్టాలతో ముగిసిన సూచీలు

ముంబై: దేశీయ సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాలనే చవిచూశాయి. బుధవారం ఉదయం లాభాల్లోకి వచ్చిన సూచీలు చివరకు నష్టాలతోనే రోజును ముగించాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ పడిపోతుండడం, విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా మార్కెట్లను వెనక్కి లాగాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (85, 679)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కిందకు దిగ జారింది. ఒక దశలో 84, 889 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే ఆ తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో సెన్సెక్స్ కిందకు దిగివచ్చింది. చివరకు సెన్సెక్స్ 120 పాయింట్ల నష్టంతో 84, 559 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 41 పాయింట్ల నష్టంతో 25, 818 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఏపీఎల్ అపోలో, హిందుస్థాన్ జింక్, శ్రీరామ్ఫ్ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్, పాలీక్యాబ్, కోల్గేట్, పీబీ ఫిన్‌టెక్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.38గా ఉంది.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

హైదరాబాద్:ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ సాక్షిగా ఇవాళ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నిలువునా ఖూనీ చేసిందని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానాల పైనే కాదు.. చివరికి రాజ్యాంగంపై కూడా రాహుల్ గాంధీకి ఏమాత్రం గౌరవం లేదని మరోసారి తేలిపోయిందని అన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి మరీ సీఎం రేవంత్ పార్టీ ఫిరాయింపులకు తెరతీసిన నాటి నుంచి నేటి స్పీకర్ నిర్ణయం వరకూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అడుగడుగునా అపహాస్యం చేస్తూనే ఉందని కేటీఆర్ విమర్శించారు. అభివృద్ధి కోసం పార్టీ మారినట్టు సాక్షాత్తు ఫిరాయింపు ఎమ్మెల్యేలే అనేక సార్లు ప్రకటించినా వారిని కాపాడటం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని అన్నారు. కేవలం ఫోటోలకు ఫోజులిచ్చేందుకు చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని.. తండ్రి చేసిన చట్టాన్నే గౌరవించలేని అసమర్థ నాయకుడిగా రాహుల్ గాంధీ చరిత్రలో మిగిలిపోతారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పంచాయతీ ఎన్నికల్లో పల్లెపల్లెనా వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు భయపడే కాంగ్రెస్ పార్టీ బై ఎలక్షన్స్ అంటే జంకుతోందని కేటీఆర్ అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్య తీసుకోకుండా వెనకడుగు వేయడానికి ప్రధాన కారణం ఇదేనని తెలంగాణ సమాజానికి స్పష్టంగా అర్థమైపోయిందని విమర్శించారు. గోడ దూకిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడినట్టు కాంగ్రెస్ అనుకున్నా.. ప్రజాక్షేత్రంలో వారిని ఎమ్మెల్యే పదవికి అనర్హులుగా ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎప్పుడో ప్రకటించేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కారని ఆరోపించారు. సేవ్ ది కానిస్టిట్యూషన్ అంటూ రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉపన్యాసాలు ఇస్తారని.. కానీ ఆచరణలో మాత్రం ఆ నినాదం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. ఆచరణలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిన ఈ ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశిరచిన యాంటీ-డిఫెక్షన్ నియమాలను పూర్తిగా పక్కన పెట్టి.. అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం. ఇది రాజ్యాంగాన్ని కాలరాయడమే. ఇది ఎంతో సిగ్గుచేటు. ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చ అని అన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మాజీ ఎంపి వినోద్ కుమార్ అన్నారు. స్వయంగా ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పారు. కానీ ఇవాళ స్పీకర్ మాత్రం పార్టీ మారలేదు అని చెప్పడం ఎంత వరకు కరెక్ట్. 10వ షెడ్యూల్‌లో రాజ్యాంగ సవరణ చేయాలి. పార్లమెంట్‌లో వెంటనే పార్టీ ఫిరాయింపులపై ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.



# ముగిసిన పంచాయితీ సమరం

హైదరాబాద్: తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి పక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

# స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

## హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్ఎస్

హైదరాబాద్: ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు. స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.?

# మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌కు ధారాదత్తం

అమరావతి:మాజీ సీఎం వైఎస్ జగన్ విజన్‌తో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి ఉండాలన్నది సంకల్పించారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు వస్తే ఆరోగ్యశ్రీ ఖర్చులు తగ్గుతాయని జగన్ భావించారన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేట్ పరం అయితే ప్రభుత్వం ఉండి ఏం లాభం అని.. ఇది పీపీపీ కాదు, పెద్ద స్కామ్ అన్ఫి ÷ర్ అయ్యారు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.'వైఎస్ జగన్ చాలా కృషి చేసి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం అన్యాయంగా ప్రైవేట్ పరం చేస్తానంటుంది. ప్రైవేటుపరం అయిపోతే పేదల పరిస్థితి ఏంటి?. విద్య, వైద్యం పూర్తిగా ప్రవేటు అయిపోతే ప్రభుత్వం ఉండి ఏం లాభం?. ప్రైవేట్ అత్యుత్తమం అని చంద్రబాబు చెప్పడం దారుణం. ప్రైవేట్ వాళ్ళు ఎందుకు సర్వీస్ చేస్తారు?. సొంతగా సర్వీస్ చేస్తే పర్లేదు ప్రభుత్వ ఆస్తులు కట్టబెట్టాక ఏంటి?. ఇది పీపీపీ కాదు పెద్ద స్కాం. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. విభజన తర్వాత ఇంత స్పందన రావడం ఇదే మొదటిసారి. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగ 1.4 కోట్ల సంతకాలు వచ్చాయి. ప్రజల స్పందనకి చంద్రబాబు కొంచం తగ్గారు. ప్రభుత్వ అనే పేరు ఉంటుంది అంటున్నాడు. పేరు ఒక్కటే ఉంటే ఏమి ఉపయోగం.. అన్ని ఇచ్చి ప్రైవేటుకి ఇవ్వడం ఏంటి?. రాష్ట్రంలో చాలా మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రభుత్వం నడపడం లేదా?. రెండేళ్లు జీతాలు ఇస్తాం అంటున్నారు.. వాటికి అయ్యే ఖర్చుతో కాలేజీలు పూర్తి చెయ్యండి. ఏ విద్యార్థి అయినా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదవాలని కోరుకుంటారు. అవసరం లేకపోయినా చంద్రబాబు ప్రైవేటీకరణను నెత్తిన పెట్టుకున్నాడు' అని సజ్జల మండిపడ్డారు. 'సీఎం చంద్రబాబు సిద్ధాంతమే ప్రవేటీకరణ. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే. చంద్రబాబు ఇక్కడితో ఆగడు పీహెచ్సీలు కూడా ప్రయివేటుకు ఇస్తాను అంటాడు. చంద్రబాబు రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నాడు. కోటి నాలుగు లక్షల 11 వేల సంతకాలు వచ్చాయి. బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేసినట్టే ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రజల నిర్ణయాన్ని చంద్రబాబు గౌరవించాలి.. కావాలి అంటే క్రెడిట్ నువ్వే తీసుకో. చంద్రబాబుకి క్రెడిట్ చోరీ చెయ్యడం అలవాటే కదా. చంద్రబాబు ఈ వయసులో ప్రజల ఉసురు పోసుకోవద్దు.. నిర్ణయం మార్చుకో. మిగిలిన రంగాల్లో


ప్రైవేటీకరణ వేరు.. మెడికల్ కాలేజీలు వేరు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే. రోడ్లు పీపీపీలో జరుగుతున్నాయి, అందుకే టోల్ టాక్స్ భారీగా వసూల్ చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి వస్తుంటే చార్జీల కంటే టోల్ టాక్స్ ఎక్కువ అవుతుంది. ప్రజలు సంతకాలు చేశారో లేదో ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోండి. ప్రజల్లోకి వెళ్లే ధైర్యం మంత్రులకి ఉందా?' అని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.

# మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

న్యూఢిల్లీ: ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు.140 కోట్ల భారతీయ ప్రజల తరపున స్నేహపూర్వక సోదరభావ శుక్షాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు.

ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

# జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్




హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్ పక్రియపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 17తో ముగిసే అభ్యంతరాల సమర్పణ గడువును మరో రెండు రోజులు అంటే డిసెంబర్ 19 వరకు పొడిగిస్తూ ఆదేశించింది. పిటిషనర్ల న్యాయవాదులు మూడు రోజులు పొడిగించాలని కోరగా, డెడ్‌లైన్ దగ్గరపడటంతో రెండు రోజులు సరిపోతాయని హైకోర్టు పేర్కొంది. అదనంగా, వార్డుల వారీగా జనాభా సంఖ్యతో పాటు మ్యాప్‌లను 24 గంటల్లోపు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని జీహెచ్ఎంసీకి ఆదేశించింది. ఇది ప్రజలు అభ్యంతరాలు సమర్పించడానికి సహాయపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్‌లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించి 150 నుంచి 300 వార్డులకు పెంచుతూ డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. దీనిపై వెల్లువలా అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. పక్రియలో పారదర్శకత లేకపోవడం, సరిహద్దులు అశాస్త్రీయంగా ఉండటం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆదేశాలతో డీలిమిటేషన్ పక్రియ మరింత పారదర్శకంగా సాగే అవకాశం ఉంది. ప్రజలు తమ అభ్యంతరాలు సమర్పించుకోవడానికి అదనపు సమయం లభించింది. ముఖ్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాలు, మున్సిపల్ వార్డులు వంటి ఎన్నికల యూనిట్ల సరిహద్దులను జనాభా మార్పుల ఆధారంగా సర్దుబాటు చేయడం చేస్తారు. జనాభా పెరిగితే లేదా తగ్గితే, ప్రతి ఎన్నికల ప్రాంతంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చూడటం,ఒక వార్డులో జనాభా చాలా పెరిగితే, దాన్ని రెండు వార్డులుగా విభజించి సరిహద్దులు మార్చడం చేస్తారు.


# ఆధార్ డేటా సురక్షితం

## పార్లమెంటులో కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ: భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్‌కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు. అధునాతన భద్రతా చర్యల కారణంగా పౌరుల ఆధార్ డేటా సురక్షితంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది.

ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 16వేల కోట్ల అథంటేకేషన్ లావాదేవీలు జరిగాయని కేంద్రమంత్రి తన సమాధానంలో వెల్లడించారు. బలమైన సాంకేతిక, సంస్థాగత భద్రతా చర్యల కారణంగా ఆధార్ డేటా సురక్షితంగా ఉందని తెలిపారు. ఆధార్ డేటా భద్రతకు ఉడాయ్.. డిఫెన్స్- ఇన్- డెప్త్ విధానాన్ని అనుసరిస్తూ బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ఇందులో ఒక లేయర్ దెబ్బతిన్నా.. మిగిలినవి డేటాకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఇది ఎప్పటికప్పుడు ఆధార్ సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సూచనలు చేస్తుంటుందని పేర్కొన్నారు. దీనికితోడు స్వతంత్ర ఆడిట్ ఏజెన్సీలు కూడా ఆధార్ ఎకోసిస్టమ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్




అమరావతి:మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్‌కౌంటర్ సంచలనంగా మారింది. హిడ్మాతోపాటు ఇతరుల ఎన్‌కౌంటర్ పై పీపుల్స్ యూనిటి ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హై కోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సిట్టింగ్ జడ్జితో లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జయ వింధ్యాల దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచారు. మెజిస్టీరియల్ విచారణపై పిటిషనర్ల కు అభ్యంతరం ఉంటే సెషన్స్ జడ్జ లేదా మెజిస్ట్రేట్‌ని ఆశ్రయించాలని పేర్కొన్నారు. నేరుగా హై కోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేయడం కంటే, కింది కోర్టులో ఫిర్యాదు చేసి విచారణ కోరడం సరైన పక్రియ అని అయన అభిప్రాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చట్టబద్దంగా జరగాల్సిన మెజిస్టీరియల్ విచారణ ఇప్పటికే మొదలైందని,

దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాయని ఏజీ కోర్టుకు తెలిపారు. ఇదిలా ఉంటే.. అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హై కోర్టు ధర్మాసనం, ఈ విషయంలో మరింత లోతుగా అధ్యాయనం చేయాలని పిటీషనర్ తరుపు న్యాయవాదిని ఆదేశించడం గమనార్హం.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పు పై పునరాలోచించాలి

**జగిత్యాల,డిసెంబర్17,మన సాక్షిః**



మహాత్మాగాంధీ ఉపాధి గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్పుపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని, పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానంచేయాలని, ఉపాధి హామీ పథకానికిమహాత్మ గాంధీపేరు మార్చేఆలోచన ఉపసంహరించుకోవాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం,ఆహార భద్రత చట్టం,విద్యా హక్కు చట్టాలని, యూపీఏ ప్రభుత్వం పథకంప్రవేశపెట్టిందనిఅన్నారు.
కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి అధికనిధులు కేటాయించి, మెరుగు పరచాలని అన్నారు.ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచటం పై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.గ్రామీణ ప్రాంతంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ఉపాధి నిధులు ఆదారం అయ్యాయని తెలిపారు. అవినీతినినిలువరించేందుకు,పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం,నిరుపేద వర్గాల ప్రజలు ఆకలితో అలమటించకూడదని ఆహార భద్రత చట్టం.విద్య ప్రాధాన్యతను గుర్తించి విద్యా హక్కు చట్టాన్ని, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉపాధి హామీ చట్టాన్ని యూపీ ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. సోనియా గాంధీ ఆలోచన, మన్మోహన సింగ్ దార్శనికత తో జాతిపిత మహాత్మ గాంధీ పేరిట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా నామకరణం చేశారన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు పని కల్పించేందుకు ఉపాధి హామీ చట్టంరూపొందించారు.
.ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీపేరుతొలగించాలనిప్రతిపాదనఉపసంహరించుకోవాలని కేంద్రప్రభుత్వాన్నికోరారు.ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలనీ మాజీమంత్రి జీవన్ రెడ్డి కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్, పట్టణ అధ్యక్షులు కొత్తమోహన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మన్సూర్ అలీ, జున్ను రాజేందర్,లతోపాటు కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

## సన్నిధానం నిర్మాణానికి 1 లక్ష రూపాయలు విరాళం
## టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**ఆమనగల్లు,డిసెంబర్ 17,మన సాక్షి:**

మండల పరిధిలోని గడ్డమీది తండా గ్రామ పంచాయతీలో బుధవారము అయ్యప్ప స్వాముల సన్నిధానం నిర్మాణానికి 1 లక్ష రూపాయల విరాళం కొంత మెటీరియల్ని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అందించారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దైవ కార్యం దైవ స్మరణ మానవాళి ని సన్మార్గంలో నడిచే విధంగా మనిషి భయం భక్తి తో న్యాయ బద్దంగా నడుచు కుంటూ మంచి దారిలో నడుస్తా డని ప్రేమ దయ జాలి అన్ని సుగుణాలు పెంపొందించు కుంటాడని అన్నారు. గడ్డ మీది తండా చిన్న తండా అయినా సరే 25 లక్షలతో సన్నిధానం ఏర్పాటు చేస్తుండడం గొప్ప విషయమని ఇంకా నా తోడ్పాటు ఉంటదని అయ్యప్ప స్వాములకు తెలిపి వారిని అభినందించరు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు హీరా సింగ్ నాయక్,పంత్య నాయక్, అయ్యప్ప స్వాములు కిషన్ స్వామి,సుధీర్ స్వామి బంచి స్వామి,రమణ స్వామి,మల్లేష్ స్వామి,శ్రీను స్వామి, నరేష్ స్వామి,పాండు స్వామి,రాము నాయక్,తుల్సి రాం నాయక్,సాయి నాయక్,లు పాల్గొన్నారు

# శబరియాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**అందోలు, డిసెంబర్ 17, మన సాక్షి:**

జోగిపేట పట్టణానికి చెందిన 70 మంది అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రకు బుధవారం తరలివెళ్లారు. స్థానిక అయ్యప్ప దేవాలయంలో స్వాములకు గురుస్వామి దెవరశెట్టి సంతోష్‌కుమార్ అధ్వర్యంలో స్వాములకు ఇరుముడిలు కట్టారు. అనంతరం గురుస్వామి చిట్టిబాబు ఆధ్వర్యంలో పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ముదిరాజ్ ఆధ్వర్యంలో సుమారుగా 2వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అయ్యప్ప స్వాములతో పాటు మహిళలు, భక్తులు వేల సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం పొందారు. 21వ సారి మాల ధరించిన సంతోష్‌కుమార్‌కు అయ్యప్ప స్వాములు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షుడు ఎ.మాణయ్య, మాజీ సర్పంచ్ ఎస్.కృష్ణారెడ్డి, సంగుపేట సర్పంచ్ రాంచెంద్రారెడ్డి, ఇటిక్యాల సర్పంచ్ స్వప్న సురేందర్ గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో జేఏసీ నాయకుల ధర్నా



**రాజేంద్రనగర్,డిసెంబర్ 17, మన సాక్షి:**

శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో కల్పవద్దని ప్రధాన రోడ్డుపై భారీగా జేఏసీ నాయకులు బైఠాయించి ధర్నా నిర్వహించారు.చార్మినార్ వద్దు శంషాబాద్ ముద్దు అంటూ నినాదాలు చేశారు.దీంతో రహదారిపై భారీగా రెండు నుంచి మూడు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జాం ఏర్పడింది.రంగంలోకి దిగిన ఆర్జీఐ పోలీసులు జేఏసీ నాయకులను అరెస్టు చేసి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# భారీ పోలీస్ బందోబస్తు మధ్య పోలింగ్..!



**శివంపేట,డిసెంబర్ 17,మన సాక్షి:**

మండల కేంద్రమైన శివంపేటలో స్థానిక సమస్యలు ఎన్నికల్లో భాగంగా గ్రామంలో భారీగా పోలీస్ మధ్య ఎలాంటి ఆవంచని సంఘటనలు జరగకుండా మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ తూప్రాన్ డిఎస్పి నరేంద్ర గౌడ్. సీఐ రంగాకృష్ణ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది గ్రామంలో ఎక్కడ కూడా ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు శివంపేట్ లో 95 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# సమాజానికి ఉపయోగపడే మార్గ దర్శకులు

**నారాయణపేట టౌన్,డిసెంబర్ 17, మన సాక్షి :**



సమాజానికి ఉపయోగపడే మార్గ దర్శకులు విశ్రాంత ఉపాధ్యాయ ఉద్యోగులనీ వారిని గౌరవించాలని, దేశానికి ఉపయోగ పడే ఎందరో యోధులను తీర్చి దిద్దిన ఘనత విశ్రాంత ఉద్యోగులకె దక్కుతుందని విశ్రాంతఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్ ప్రసాద్ గౌడ్, సంతోష్ కుమార్ అన్నారు.బుధవారం పింఛనర్స్ దినోత్సవం సందర్బంగా జిల్లా విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు పొలప్ప, సాయిబన్న లను పూల మాల శాలువలతో ఘనంగా సత్కరించారు.మిఠాయిలు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతు 1982 డిసెంబర్ 17న డికే నకార ఆధ్వర్యంలో సుప్రీం కోర్టును ఆశ్రయించాగ ఆనాటి సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి వై వి చంద్రచూడ్ విశ్రాంత ఉద్యోగులకు పెంచిన్ ఇవ్వాలని ప్రభుత్వన్ని ఆదేశి స్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి టి.సత్యనారాయణ, మండల అధ్యక్ష కార్యదర్శులు భరత్ కుమార్, సత్యనారాయణ, దశరథ్, నారాయణ రెడ్డి, గందె గంగాధర్, రాములు తదితరులు పాల్గొన్నారు

# కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్ప

**నారాయణపేట టౌన్, డిసెంబర్ 17,మన సాక్షి :**



కలియుగంలో మహిషి అనే రాక్షసి తన ఇష్టరాజ్యంగా జనాలను పిడిస్తూ ఇబ్బందులకు గురించేస్తున్నందున దర్మరక్షణకోసం అయ్యప్ప స్వామి మహిషి రాక్షసి వదించి ప్రజలను కాపాడి కలియుగ ప్రత్యక్ష దైవంగా నిలిచారని సీనియర్ గురుస్వాములు అయ్యప్ప స్వామి దేవాలయ అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు గందె చంద్రకాంత్ అన్నారు. బుధవారం యాద్గీర్ రోడ్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో 150మంది స్వాములకు కీర్తీ జూవెలర్స్ కృష్ణ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ప్రతి యేటా కోట్ల కొలది భక్తులు 41రోజులు స్వామి మాల ధరించి శబరి యాత్ర చేయడం పూర్వ జన్మ సుకృతమని వారు అన్నారు. అంతకు ముందు స్వామి వారికి శరణ ఘోషలతో ప్రత్యేకపూజలతో పాటు నైవేద్యం మహా మంగళహారతి నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఉమాపతి, లింగు, తమ్మాళి రాము, శ్రీధర్, వెంకటప్ప మేస్త్రి, సత్తిరెడ్డి, బట్టి బాల్ రాజ్, సూరి, రవి తదితరులు పాల్గొన్నారు.

# తాటికోల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శన



**నల్లగొండ, డిసెంబర్ 17,మన సాక్షి:**

మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ మండలం, తాటికల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ కోసం చేసినఏర్పాట్లు, బ్యారికేడింగ్,ఓటింగ్ కంపార్ట్మెంట్లు, హెల్ప్ డెస్క్,ఫస్ట్ ఎయిడ్,తదితర ఏర్పాట్లు పరిశీలించి అప్పటివరకు పోలైన ఓట్లు,పోలింగ్ శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు ఎట్టి పరిస్థితులలో ఓట్ల లెక్కింపు ప్రారంభం కావాలని ,ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ముందే సమాచారం ఇచ్చారా ? అని ఆర్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న అన్ని కౌంటింగ్ కేంద్రాల పరిధిలో నిర్దేశించిన సమయం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కావాలని, సాయంత్రం 5 లేదా 6 గంటల లోపు అన్నిచోట్ల కౌంటింగ్ పూర్తి చేసి ఫలితాలను ప్రకటించాలని డి పి ఓ ను ఆదేశించారు. ఫలితాల ప్రకటనలో జాప్యం చేయవద్దని ఆర్ ఓ లకుతెలిపారు .సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పారు.కౌంటింగ్ కేంద్రంలోకి ఎన్నికల విధులు నిర్వహించే వారు తప్ప ఇతరులెవ్వరిని అనుమతించవద్దని చెప్పారు.కౌంటింగ్,ఫలితాల వెల్లడి,అవసరమైతే రీకౌంటింగ్ నిర్ణయం పూర్తిగా స్టేజ్- 2 ఆర్ ఓ దేనని అన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే పోలీస్ లకు తెలియజేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సి సి టి వి ల పర్యవేక్షణలో చేయాలన్నారు. కౌంటింగ్ సరళిని తనతో పాటు,జిల్లా ఎన్నికల పరిశీలకులు,రాష్ట్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు వెబ్ క్యాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, దేవరకొండ తహసిల్దార్ ,ఆర్ ఓ లు,తదితరులు ఉన్నారు.

# గానుగుమార్ల తండాను అభివృద్ధి పరిచి పేరు తెచ్చుకోవాలి

**ఆమనగల్లు,డిసెంబర్ 17,మన సాక్షి:**



మండలంలోని గానుగు మర్ల తండా గ్రామ పంచాయతీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో తాండ సర్పంచ్ గా గెలుపొందిన పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ డైరెక్టర్ పదవికి బుధవారం రాజీనామా సమర్పించారు. ఈ రాజీనామాను ఆమనగల్లు పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ కు అందజేశారు. సేవ్య ఇచ్చిన రాజీనామాను పిఎసిఎస్ పాలకవర్గం ఆమోదించి డిసిఒకు పంపించడం జరిగిందని పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా ఆమనగల్లు సింగల్ విండో పాలకవర్గం నూతన సర్పంచిగా ఎన్నికైన బాణావత్ సేవ్య నాయక్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ప్రజలు నీపై ఉంచి గెలిపించిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాండ అభివృద్ధికి బాటలు వేయాలని భవిష్యత్తులో మరిన్ని ప్రదవులు పొంది మరింత ఎత్తుకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ దునాదుల సత్యం,డైరెక్టర్లు జోగు వీరయ్య, జంగమ్మ, ఎనుముల రమేష్, సీఈవో గోరేటి దేవేందర్,సిబ్బంది అల్లాజీ,మహేష్,సురేష్,లు పాల్గొన్నారు.

# మైలార్ దేవుపల్లిలో ఇన్నోవా కారు భీభత్సం..!

## తండ్రి,కుమారుడు మృతి

**రాజేంద్రనగర్ డిసెంబర్ 17,మన సాక్షి :**



మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్నోవా కారు భీభత్సం సృష్టించింది. శంషాబాద్ నుంచి సంతోష్ నగర్ వైపు వెళ్తున్న కారు ఓవర్ స్పీడ్ తో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న దుప్పట్లు,రగ్గులు అమ్మే దుకాణంలో నిద్రిస్తున్న తండ్రి కుమారుల మీదికి దూసుకెళ్ళింది.ప్రమాదంలో కుమారుడు దీపక్ , తండ్రి ప్రభు మహారాజ్ మృతి చెందగా సోదరుడు సత్తునాథ్ కు తీవ్ర గాయాలు అవ్వడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.మరో ముగ్గురు పరారు అయినట్లు తెలిపారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మియాపూర్ డివిజన్‌లో రూ.1.77 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 17,మన సాక్షి:**



మియాపూర్ డివిజన్ పరిధిలో రూ.1 కోటి 77 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే క్యాంప్ రోడ్, టాకీ టౌన్ థియేటర్ నుండి మియాపూర్ విలేజ్ మసీదు వరకు, అలాగే బొల్లారం మెయిన్ రోడ్ నుండి ప్రజయ్ షెల్టర్ అపార్ట్మెంట్స్ వరకు నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్లు, బీటీ రోడ్లు సెంట్రల్ మీడియన్ (విభాగిని) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ధ్యేయమని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ, రోడ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, ఎక్కడా రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లకొత్తపేట సర్పంచ్‌గా 134 ఓట్లతో విజయం

**ధర్మపురి,డిసెంబర్ 17,మన సాక్షి:**



ధర్మపురి నియోజకవర్గం జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం గ్రామం తల్లకొత్తపేట సర్పంచ్ గా ద్యావనపల్లి సుధాకర్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 134 ఓట్లు మెజారిటీ తో విజయం సాధించాడు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సహకరించాలి

ఖమ్మం,డిసెంబర్ 17.మన సాక్షి:



ఖమ్మం జిల్లాలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) (హెచ్-2843) ఖమ్మం జిల్లా నూతన కమిటీ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఎన్నికైన విషయాన్ని తెలియజేస్తూ, జిల్లా కలెక్టర్ కి నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. అనంతరం ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయడం, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా మంజూరు వంటి అంశాలపై వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలంటే జర్నలిస్టులకు భద్రతతో పాటు సంక్షేమం కూడా అవసరమని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమైతే పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు మరింత చేరువగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ అవినాష్ దురిశెట్టి, జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల మేరకు సాధ్యమైన పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో మీడియా సహకారం ఎల్లప్పుడూ అవసరమని ఆయన తెలిపారు. ఈ భేటీలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా సెక్రటరీ నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వీ. సామ్రాట్ గుప్తా, కార్యవర్గ సభ్యులు ఉపేంద్ర, శ్రీధర్, మధు, కే. నాగకృష్ణ, ఎం. కిరణ్, సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## గోమారంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే



శివంపేట,డిసెంబర్ 17,మన సాక్షి:

మెదక్ జిల్లా శివంపేట మండలంలోని గోమారం గ్రామంలో తన సొంత గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి స్థానిక సంస్థలో ఎన్నికల్లో భాగంగా బుధవారం తన ఓటు హక్కును విని ఎంచుకున్నారు. వారితో పాటు గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్. రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంతి రెడ్డి సంతోష్ రెడ్డి. సర్పంచ్ అభ్యర్థి కుంట లక్ష్మణ్. నాయకులు శ్రీనివాస్ రెడ్డి వాకిటి శశిధర్ రెడ్డి నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## డంపింగ్ యార్డ్ తొలగించాలని యువకులు ధర్నా

చిట్యాల,డిసెంబర్ 17,మన సాక్షి :



నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలో ఒకటవ వార్డు శివనేనిగూడెం లో ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ చెత్త ట్రాక్టర్లను అడ్డుకొని ధర్నా నిర్వహించారు అనంతరం యువకులు మాట్లాడుతూ చిట్యాల మున్సిపాలిటీ కమిషనర్ కు ఫోన్ చేసి డంపింగ్ యార్డ్ నుంచి దుర్వాసన పొగ బూడిది ఊరు మీద చేరగా చిన్నపిల్లలు వృద్ధులకు శ్వాస కోస సమస్యలు వస్తున్నాయని ఈ డంపింగ్ యార్డ్ ను వేరే దగ్గర పెట్టాలని చెప్పగా కమిషనర్ ఈ సమస్యకు నాకు సంబంధం లేదు తహసీల్దార్ తో మాట్లాడుకోవాలని తెలిపారు సదరు యువకులు నేరుగా నల్గొండ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని తెలుపగా అక్కడ వాతావరణం పరిశీలించి అధికారులతో మాట్లాడి మీ సమస్యను బహిష్కరిస్తానని హామీ ఇవ్వగా అక్కడి నుంచి వెళ్లిపోయారు ఈ కార్యక్రమంలో గుండాల నరేష్, కన్నెబోయిన మహాలింగం, రుద్రవరం లింగస్వామి, దామనూరి నాగరాజు, రుద్రవరం దశరథ, కన్నబోయిన శ్రీధర్, గుండాల ఉపేందర్, రుద్రవరం వంశీ, రుద్రవరం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనం ముస్తాబు



వెల్దండ,డిసెంబర్ 17,మన సాక్షి:

కొత్తగా సర్పంచులుగా ఎన్నికైన నాయకులు ముందుగా గ్రామ పంచాయతీ భవనాల ముస్తాబు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈనెల 22న కొత్త సర్పంచులు ప్రమాణ స్వీకారం జరగనుండడంతో పంచాయతీ భవనాలకు రంగులు వేయిస్తున్నారు. బుధవారం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయితీ కార్యాలయానికి ఆ గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ రంగులు వేయించి, కార్యాలయం గదిలో అవసరమైన ఫర్నిచర్ ను సమకూర్చడం జరిగింది.

## ఇస్టిమా ఏర్పాట్లు పరిశీలన

రామసముద్రం,డిసెంబర్ 17 ,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని దిగువ పేటలో జనవరి 7,8 తేదీలలో జరుగనున్న ఇష్టిమా కోసం చేస్తున్న ఏర్పాట్లు , భద్రత చర్యలపై ముస్లిం పెద్దలతో మదనపల్లె సి ఐ రవి నాయక్,ఎస్సై దిలీప్ కుమార్ బుదవారం చర్చించారు. ఈ సందర్భంగా ఇస్తిమా జరుగుతున్న ప్రదేశంలో ముస్లిం మత పెద్దలు, కమ్యూనిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. వాహనాల రాకపోకలు సాగించడానికి క్రమబద్ధమైన ప్రవేశం , నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. అధిక జనసమ్మర్దం లేకుండా వాలంటీర్ల సహకారంతో క్యూలు నిర్వహించాలి వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధంగా నిర్వహించి ఎటువంటి వివాదాలు తలెత్తకుండా పరస్పర సహకారం అందించడంలో పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కమ్యూనిటీ సభ్యులకు సూచించారు. ఈ సమావేశం లో సీఐ రవినాయక్, ఎస్సై దిలీప్, పోలీస్ సిబ్బంది బాలాజీ, లోకేష్, రాజేష్ ముత్వాల్లి సిరాజ్ బాషా, మహబూబ్ బాషా, రాజేష్, శివారెడ్డి,చాంద్ బాషా మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్స్ అందజేత



రామసముద్రం,డిసెంబర్ 17,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెక్నాలజీని సరైన పద్ధతిలో అధికారులు వినియోగించుకునేలా వారికి సౌకర్యాలను కల్పించేలా చర్యలు చేపడుతుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం సిద్ధవటం మండలం నందు పర్యటిస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఐ.సి.డి.ఎస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు చమర్తి మొబైల్ ఫోన్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలను అధికారులు సక్రమంగా వినియోగించుకుని ప్రజలకు సకాలంలో న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వాణిశ్రీ,ఏసిడిపిఓ ఎన్ శోభారాణి, సూపర్వైజర్లు మండల తాసిల్దార్,మండల ఎంపీడీవో,పార్టీ మండల అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, డిసెంబర్ 17,మన సాక్షి :

గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (దామర గిద్ద) ప్రిన్సిపాల్ కే. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 20 26 జనవరి 21 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఇట్టి ప్రవేశ పరీక్ష 2026 ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో గురుకులాలలో ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నూతన కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే

నాచారం,డిసెంబర్ 17,మన సాక్షి:



నాచారం రవీంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బండల సత్యనారాయణ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సంఘం నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఎం దామోదర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, హనుమంత రెడ్డి, వెంకటేశ్వరులు, శర్మ, ప్రశాంత్ మరియు బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 18వ పడి అభిషేక పూజ మహోత్సవం

నల్లగొండ, డిసెంబర్ 17, మన సాక్షి:



జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు ప్రగతి కళాశాల సమీపంలో ఉన్న మిట్టపల్లి వాస్తవ్ స్వామి నివాసంలో బుధవారం ఘనంగా అంగరంగ వైభవంగా 18వ పడి అభిషేక పూజా మహోత్సవాలను గురు స్వాములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మెట్ల పడిపూజను భక్తిశ్రద్ధలతో హరిహరపుత్ర అయ్యప్ప నామస్మరణతో వేదమంత్రోచ్చరణాల నడుమ గురుస్వాములు నిర్వహించారు. అంతకుముందు అయ్యప్ప మూలవిరాట్ కు పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాద అన్నదాన వితరణ చేశారు. మేడం విశ్వ ప్రసాద్ గురు స్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు పడిపూజను ప్రత్యేక పూజలు నిర్వహించగా, నిర్వాహకులు మిట్టపల్లి జనార్ధన్ సువర్ణ, మిట్టపల్లి వాస్తవ్ సంతోషి, మిట్టపల్లి వసంత్ వర్షిత్, శ్రీ రామకోటి స్తూప దేవాలయం చైర్మన్ ఓరు గంటి పరమేశ, అయ్యప్ప స్వాములు బండారు వెంకన్న, మురారి శెట్టి శంకర్,భక్తులు రేపాల భద్రాద్రి, శివ కోటి నెహ్రూ, యామా మురళి, కోటగిరి రామకృష్ణ, వీ రేలి సతీష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై ప్రత్యేక శిక్షణ

రామసముద్రం,డిసెంబర్ 17,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం అంగన్వాడీ సిబ్బంది కి వ్యాక్సి నే టర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో పోలియో చుక్కలు వేసేవిధానం, బూతుల నిర్వహణ, ఇంటింటా సర్వే వంటి కీలక అంశాలపై సిబ్బందికి డాక్టర్ ప్రత్యూష అవగాహన కల్పించారు. మండల పరిధిలో మంగళవారం 21,22, 23తేదిలలో చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సిబ్బంది విజవంతం చేయాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొని 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వెయ్యాలని, సమాజంలో పోలియో బాధిత పిల్లలు ఉండకూడదని తప్పకుండా వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించి పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజవంతం చేయాలన్నారు. మండలంలో పల్స్ పోలియో వేసుకోవాల్సిన 3,165 మంది 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు వేయనున్నట్లు తెలిపారు. మొత్తం ట్రాన్ షిట్ పాయింట్ 1మొబైల్ టీమ్ 1,బూతులు 24 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రత్యూష, ఐ సి డి యస్ సూపర్ వైజర్ రమాదేవి, హెల్త్ సూపర్ వైజర్ పి. ఎస్ పుణ్యవతి వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది,పాల్గొన్నారు.

## కార్మికులను బీఎంఎస్‌లోకి ఆహ్వానం

వేములపల్లి,డిసెంబర్ 17,మన సాక్షి:



వేములపల్లి మండలం శెట్టిపాలెం పరిధిలో రైస్ మిల్లులోని పనిచేస్తున్న కార్మికులను భారతీయ మజ్దూర్ సంఘం (బిఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగపు జంకారెడ్డి , మిర్యాలగూడ డివిజన్ సెక్రటరీ దేవరశెట్టి అనిల్ కుమార్ లు మాట్లాడుతూ రైస్ మిల్లులలో పని చేస్తున్న కార్మికులను కలిసి వారి యొక్క సమస్యలను తెలుసుకొని. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం బీఎంఎస్ కృషి చేస్తుందన్నారు. అనంతరం పలువురు కార్మికులను భారతీయ మజ్దూర్ సంఘంలోకి కార్మికులను ఆహ్వానించడం జరిగింది. బీఎంఎస్ పోరాటం ప్రతీ కార్మికుని సంక్షేమం కోసం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌరబోయిన శ్రీను, బంటు నాగరాజు, జూలకంటి సాకేత్ ,నక్క సిద్దు, బంటు మహేష్ , మన్యం ప్రసాద్, ఇనుకుల నవీన్, జి .చిన్న, ఇరగదిండ్ల భరత్, గుంజే శివ, సిహెచ్ సీతారాములు ,బి శివరాం ,ఎన్.శ్రీకాంత్, టి వెంకట నారాయణ, డి. క్రాంతి, ఆర్. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టమా నిర్వహణ సదుపాయాల కల్పనకు కృషి

రామసముద్రం,డిసెంబర్ 17,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో నీ దిగువ పేటలో జనవరి 7,8 తేదీలలో జరుగనున్న ఇష్టిమా కోసం చేస్తున్న ఏర్పాట్లు , భద్రత చర్యలపై ముస్లిం పెద్దలతో ఎమ్మెల్యే షాజహాన్ భాష బుదవారం చర్చించారు. ఈ సందర్భంగా ఇస్తిమా జరుగుతున్న ప్రదేశంలో ముస్లిం మత పెద్దలు, కమ్యూనిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి,కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఇష్టమా నిర్వహణకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. స్థల పరిశీలన చేసిన సిఐ మాట్లాడుతూ వాహనాల రాకపోకలు సాగించడానికి క్రమబద్ధమైన ప్రవేశం , నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేయడం,అధిక జనసమ్మర్దం లేకుండా వాలంటీర్ల సహకారంతో క్యూలు నిర్వహించడం,వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధంగా నిర్వహించడం,ఎటువంటి వివాదాలు తలెత్తకుండా పరస్పర సహకారం అందించడంలో పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కమ్యూనిటీ సభ్యులకు సూచించారు.

## యువ నాయకుడికి పట్టం కట్టిన ప్రజలు

ముస్తాబాద్,డిసెంబర్ 17,మన సాక్షి :



ఒకటవ వార్డ్ అభివృద్ధికి యువ నాయకుడు కొమిరే అభిషేక్ కి పట్టం కట్టిన ప్రజలు. గ్రామ పంచాయతీ ఒకటవ వార్డ్ సభ్యునిగా యువ నాయకుడు కోమిరె అభిషేక్ ప్రజల ఆదరణతో గెలుపు. ఈ సందర్భంగా ఒకటవ వార్డు మెంబర్ కోమిరే అభిషేక్ మాట్లాడుతూ అతి చిన్నవయసులో నాపై నమ్మకంతో పట్టంకటిన ప్రజలందరికీ పాదాభివందనాలు తెలుపుతున్నాను. ప్రజల సమస్యపై అనునిత్యం పోరాడుతూ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

గోదావరిఖని టౌన్,డిసెంబర్ 17, మన సాక్షి:



అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ఏసి) జె. అరుణ శ్రీ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అభివృద్ధి పనులపై నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం ఆమె సమీక్ష జరిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరమైన మనుషులు , యంత్రాలు , వస్తువులు ముందుగానే అందుబాటులో ఉంచుకొని ప్రారంభించిన పని అంతరాయ%శీ% లేకుండా కాంట్రాక్టర్లు కొనసాగించేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో అభివృద్ధి పని ప్రారంభించని , పూర్తి చేయని కాంట్రాక్టర్ లకు నోటీసులు జారీ చేసి తగిన కారణం లేకుండా జాప్యం జరిగినట్లు గుర్తిస్తే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు పనులు నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్. ఇ గురువీర , ఇ . ఇ . పి వి రామన్ , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , డి , ఇ లు , ఎ . ఇ లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కలిసి పనిచేయాలి

అర్వపల్లి,డిసెంబర్ 17,మన సాక్షి:



నూతన సర్పంచిగా,వార్డు సభ్యులుగా ఎన్నికైన వారు గ్రామాల అభివృద్ధి, చేసి ప్రజల మన్నలను పొందాలని సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ ముదిరాజ్ అన్నారు. బుధవారం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి మాట్లాడారు. సర్పంచ్ గా చల్లంచర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్ గా మామిడి శ్రీనివాస్ ముదిరాజ్, లను ప్రజలు ఎన్నుకున్నారని వారి ఆశయాలకు అనుగుణంగా, మంచి పనులు చేసి అభివృద్ధిపై మన మార్క్ ఉండే విధంగా పనులు చేయాలని అన్నారు. గ్రామానికి ప్రథమ పౌరుడిగా సర్పంచ్ ఉంటాడని, సర్పంచిగా ఎన్నికైన వారు చేసిన మంచి పనులను వందల సంవత్సరాలు కూడా ప్రజలు మర్చిపోకుండా జ్ఞాపకం ఉన్న సంఘటనలు ఇప్పటికీ ఉన్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయాలని అన్నారు. మండల కేంద్రమైన అర్వపల్లి తో పాటు, శివారు గ్రామాలైన సీతారాంపురం, పర్సయపల్లి స్టేజి, గోపాల్ నగర్, ముదిరాజ్ నగర్ కాలనీ, ల అభివృద్ధికి స్థానిక వార్డు సభ్యులతో కలిసి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాయిని కలమ్మ వీరస్వామి ముదిరాజ్, నోముల కార్తీక్, మామిడి మల్లేష్, మేడి సంపత్, అంకిరెడ్డి ప్రవీణ్, యువజన కాంగ్రెస్ నాయకులు సాయిని మనోహర్ ముదిరాజ్, మాధవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతురాజు శ్రీనివాస్ ముదిరాజ్, అంకిరెడ్డి సుదర్శన్, కుంభం సత్తయ్య, కో మా రి మహేష్ ముదిరాజ్, పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



వెల్దండ,డిసెంబర్ 17,మన సాక్షి:

వెల్దండ మండల కేంద్రానికి చెందిన గంగపురం పార్వతమ్మ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుద్దేటి ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, నాగయ్య ,రవికుమార్, బిజెపి సీనియర్ నాయకులు తాటికొండ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు కురుమిద్దె యాదగిరి, పాండు, యాదగిరి ,రామస్వామి, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్, శివరాజ్, ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు




చింతపల్లి. డిసెంబర్ 17,మన సాక్షి:



చింతపల్లి మండలంలో బుధవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 గ్రామ పంచాయతీలలో ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా 42 వేల 654 ఓటర్లు కు గాను 21,227పురుషుల ఓట్లు,21, 421 మహిళా ఓటర్లుఓటు హక్కును వినియోగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆరు జోన్లు, 12 రూట్లు, 268 పోలింగ్ ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు. 11 గంటల వరకు వచ్చిన ఓటింగ్ శాతం వివరాలు పురుషులు 11వేల371,మంది పురుషులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదేవిధంగా 11, 740ఇప్పటివరకు తమ ఓటు హక్కు సద్వినియోపరుచుకున్నారు.మొత్తం 23 వేల110 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 54.18 శాతం ఓటింగ్ నమోదు అయినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుజాత పేర్కొన్నారు.

# బాధితుడికి ఎల్ఓసి చెక్కు అందజేత



మిర్యాలగూడ,డిసెంబర్ 17,మన సాక్షి:

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మోతే నాగయ్యకు... వైద్య ఖర్చులు నిమిత్తం ఎమ్మెల్సీ కోటిరెడ్డి సహకారంతో మంజూరైన 2 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును బుధవారం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో బాధితుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి,యువ నాయకులు సందనబోయిన సాయి కుమార్, శీలం రమేష్ తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ గా తాటిపల్లి శంకర్ ఘన విజయం

ముస్తాబాద్,డిసెంబర్ 17, మన సాక్షి:



అవినీతి లేకుండా అభివృద్ధిచేసే వ్యక్తిని సర్పంచ్ గా తాటిపల్లి శంకర్ ని గుర్తించి 46 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి పై ఘనవిజయం అందించిన ప్రజలు. పార్టీలకు సంబంధం లేకుండా పార్టీలకు అతీతంగా పనిచేసి ప్రజల మెప్పు పొంది సర్పంచ్ గా తాటిపల్లి శంకర్ గెలుపు. ఈ సందర్భంగా సర్పంచిగా విజయం సాధించిన తాటిపల్లి శంకర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నాకు మద్దతు తెలిపి విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గ్రామంలో మార్పు కోసం నాపై నమ్మకంతో ప్రజలందరూ వారి అమూల్యమైన ఓటుతో ఘనవిజయం అందించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు చేస్తున్నానని అన్నారు. నన్ను ఎన్నుకున్న ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధిలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..!

మాడుగులపల్లి,డిసెంబర్ 17,మన సాక్షి:



ఇటీవల జరిగిన రెండో విడత ఎన్నికలలో బొమ్మకల్ గ్రామంలో కాంగ్రెస్, సిపిఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బొమ్మకంటి కల్పన 312 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ ముందుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాయొక్క గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేయడానికి సిద్ధమని అన్నారు. నాకు ఈ పదవి దక్కినందుకు ఎంతో గౌరవంగా ఉందని అన్నారు. ఎన్నికల్లో గ్రామ ప్రజలకు చెప్పినటువంటి మేనిఫెస్టో ప్రకారం పనులను ప్రారంభం చేస్తానని, గ్రామ అభివృద్ధి చేయడమే నా యొక్క లక్ష్యమని గ్రామాన్ని అభివృద్ధి పథంలో మండలంలోని మన గ్రామాన్ని మొదటి స్థానంలో ఉంచుతానని అన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి పరామర్శ

## రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేత

వెల్దండ,డిసెంబర్ 17,మన సాక్షి:



వెల్దండ మండల పరిధిలోని పోతే పల్లి గ్రామానికి చెందిన హెూటల్ రామచంద్రయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ ఆయనను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 50 వేల రూపాయలు అందజేశారు. అనంతరం ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# యువత బీఆర్ఎస్ పార్టీలోకి రావాలి



శేరిలింగంపల్లి, డిసెంబర్ 17,మన సాక్షి:

కొండాపూర్ డివిజన్ లో అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి,సంగారెడ్డి రెడ్డిలతో కలిసి హాజరైన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ కొండాపూర్ డివిజన్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, వారి అనుచరులతో సుమారు 50 మంది బీ.ఆర్. ఎస్ పార్టీ లో చేరిన సందర్భంగా వారిని అభినందిస్తూ బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరటానికి యువత ముందుకు వస్తుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు బీ.ఆర్.ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని రాబోయే కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీ.ఆర్. ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని నవతా రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో చారి,రాము, అన్వర్,శివ,నాగ్ రాజ్,బల్ రాజ్,సాయి, బాబు,శ్రీను,చిన్న,పవన్,అనంత రెడ్డి,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టిలో పోటెత్తిన..పల్లె జనం

## 85.30శాతం పోలింగ్ నమోదు

కంగ్టి, డిసెంబర్ 17, మన సాక్షి :





మండలంలో మూడో విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని మండల నూటల అధికారి బాలరాజ్, ఎంపిడిఓ సతయ్య తెలిపారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని 33 గ్రామపంచాయతీ ఉండగా రెండు ఎకగ్రీమయ్యాయి . బుధవారం 31 సర్పంచ్ గ్రామ పంచాయతీ 234 వార్డు సభ్యుల 236 వార్డు స్థానాలకు పోలింగ్ నిర్వహించారు.ఎన్నికలకు జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. మండలంలో 85.30 శాతం పోలింగ్ నమోదైందన్నారు. మొత్తం ఓటర్లు 34992 ఓటర్లు గాను 29847 ఓట్లు నమోదయ్యాయి. పల్లె జనం ఓటేసేందుకు ఉదయం నుంచి బారులు తీరారు. వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి రావడంతో భారీగా పోలింగ్ నమోదయింది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్లు లెక్కింపు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్ ఎంఈవో రహీమొద్దీన్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు ప్రశాంతం..90 శాతం ఓటింగ్..!





చింతపల్లి,డిసెంబర్ 17,మన సాక్షి:

చింతపల్లి మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా 90 శాతం ఓటింగ్ జరిగినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో సుజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా 42 వేల 654 ఓట్లకు గాను అందులో పురుషుల ఓట్లు 21, 227, కాగా 21,421 మహిళా ఓటర్లుఓటు హక్కును కలిగి ఉన్నారు.ఈ సందర్భంగా ఒంటి గంట వరకు అధికారులు తెలిపిన ఓటింగ్ శాతం వివరాలు మండల వ్యాప్తంగా పురుషులు 19,180, ఓటు హక్కును వినియోగించుకోగావినియోగించుకోగా 19,204 గురు మహిళలు తమ ఓటు హక్కును సద్వినియోపరుచుకున్నారు.మొత్తం 38,384 మొత్తం ఓట్లు పోలయ్యాయి. 90 శాతం ఓటింగ్ జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుజాత పేర్కొన్నారు. 33 గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు అధికారులు తగిన బందోబస్తు నిర్వహించారు. దీంతో ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. కౌంటింగ్ కూడా ప్రారంభమైందని త్వరలో పూర్తి వివరాలు అందిస్తామన్నారు.

# జల సంచయ్-జల భాగీరథి పై అవగాహన



గోదావరిఖని టౌన్ 17,డిసెంబర్ మన సాక్షి:

జలసంచయ్ – జల భాగీరథి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న భూగర్భ జలాల సంరక్షణా చర్యలు విజయవంతం చేయడంలో వార్డు అధికారులు సహకరించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. జల సంచయ్–జల భాగీరథి కార్యక్రమం పై వార్డు అధికారులకు , సహాయకులకు అవగాహన కల్పించడానికి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షపు నీటి సంరక్షణా నిర్మాణాలు, ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే నగర పాలక సంస్థ ద్వారా ప్రభుత్వ స్థలాల్లో ఇంకుడు గుంతలు నిర్మించడానికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. బోర్ వెల్స్ వద్ద నీరు వృధాగా పోకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని అన్నారు. మార్చి 31 , 2026 లోపు పది వేల ఇంకుడు గుంతలు మొదటగా నిర్మించిన నగర పాలక సంస్థకు రెండు కోట్ల రూపాయల ప్రోత్సాహక నిధులు అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రామగుండం ఈ నిధిని దక్కించుకునేందుకు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఇంటింటా సర్వే నిర్వహించి కొత్తగా నిర్మించిన ఇంకుడు గుంతల వివరాలు సంబంధిత పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , ఎ సి పి శ్రీహరి , టీ పి ఎస్ నవీన్ , ఎ ఇ జమీల్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సురభి కాలనీలో యుజిడి పనులకు శంకుస్థాపన



శేరిలింగంపల్లి, డిసెంబర్ 17,మన సాక్షి:

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో రూ. 24 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజి పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్యకు శాశ్వత పరిష్కారమే తమ లక్ష్యమని తెలిపారు. కాలనీల్లో ప్రజల నుండి వచ్చిన వినతులు, కార్పొరేటర్ల సూచనలు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో సురభి కాలనీలో యూజీడీ పనులను ప్రారంభించడం సంతోషకరమని అన్నారు.

అత్యవసరం ఉన్న, నిత్యం మురుగు నీరు పొంగుతున్న ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఏ చిన్న సమస్య అయినా తన దృష్టికి లేదా కార్పొరేటర్ల దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సమస్యలేని, ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

అదేవిధంగా ప్రతి కాలనీలో స్వచ్ఛమైన త్రాగునీటి పైప్‌లైన్ నిర్మాణం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ ఆర్ కృష్ణ, డీజిఎం నరేందర్, మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ రామ్ బాబు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు చాంద్ పాషా, సురభి కాలనీవాసుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆర్ వెంకట్ రెడ్డి, సెక్రటరీ సి.వి.భాను, వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఏ జయకృష్ణ, జాయింట్ సెక్రెటరీ జితేందర్ రెడ్డి, సలహాదారులు స.ఏ చంద్రశేఖర్, ఆర్ కోదండరావ్, యోగి, లింగ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, సుబ్బు, సిద్దు, ఆర్ భాస్కర్, ఆర్ కమలాకర్, ఆర్ శ్రీనివాస్, కుమార్, యామిని, కుమార్, జమున రాయల్, అలీం, జిహెచ్ఎంసీ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు



శేరిలింగంపల్లి, డిసెంబర్ 17,మన సాక్షి:

మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన పండుగలలో సంక్రాంతి ప్రత్యేకమని పేర్కొంటూ, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సీఆర్ ఫౌండేషన్‌లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. ప్రతి కాలనీలో ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారు. సీఆర్ ఫౌండేషన్ మహిళా సంక్షేమ కేంద్రం ఆవరణలో జరిగిన పోటీల అనంతరం బహుమతులు అందజేశారు. సందర్భంగా కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవు సీఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ వి. చెన్నకేశవ రావు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని తెలిపారు. ఈ పోటీల ద్వారా మహిళల సృజనాత్మకత వెలికి వస్తుందని, పట్టణీకరణ నేపథ్యంలో కనుమరుగవుతున్న మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యమని అన్నారు. ముగ్గులు వేయడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు, శారీరక శ్రమ ద్వారా మహిళల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని వైద్యులు పేర్కొన్నారని తెలిపారు. విజేతల ఎంపికలో మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ శ్రీమతి జోస్యభట్ల కల్పన జడ్జీగా వ్యవహరించారు. ఈ పోటీలలో 75 మంది విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీమతి వి. లలిత, శ్రీమతి వంక లక్ష్మి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలి



మిర్యాలగూడ, డిసెంబర్ 17, మన సాక్షి:

బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో ప్రవేట్ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రైవేట్ బీసీ బిల్లు కు కాంగ్రెస్ బిజెపి పార్టీలు మద్దతు పలకాలని ఆయన డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో అన్ని పార్టీలు జనాభాలో 56 శాతం పైగా ఉన్న బీసీలను మోసం చేస్తున్నాయని, అసెంబ్లీలో చట్టం చేసినప్పుడు అన్ని పార్టీలు మద్దతు పలికి చివరకు రిజర్వేషన్లు పెంచకుండానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి బీసీల గొంతు కోశారని అన్నారు. తెలంగాణ బీసీ ఎంపీలు పార్లమెంట్ లో బీసీ బిల్లు కోసం గళమెత్తాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ గూడూరు భాస్కర్ వీరస్వామి తాటికొండ శ్రీనివాస చారి వి.రాజేశ్వరి వెంకటమ్మ బండి రాజు గౌడ్ అనంతోజు బ్రహ్మచారి, నాయన%శీ%పల్లి శ్రీనివాస్ గౌడ్, గంగాభవాని, కడారి వెంకటేష్ వాడపల్లి మాధవ్ మేరు శ్రీలక్ష్మి గంగాభవాని సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు

# బూత్ స్థాయి బలోపేతంతో బీజేపీ విజయం సాధ్యం



శేరిలింగంపల్లి,డిసెంబర్ 17,మన సాక్షి:

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామంలోనీ వార్డు కార్యాలయం లో బీజేపీ బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ప్రముఖులు, డివిజన్ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశానికి సీనియర్ నాయకులు బండ్ల అశోక్ ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో గచ్చిబౌలి డివిజన్ లో బీజేపీ విజయం సాధించాలంటే బూత్ స్థాయిలో బలమైన కార్యాచరణ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డెలిమిటేషన్ ప్రక్రియలో గచ్చిబౌలి డివిజన్‌ను రెండు డివిజన్‌లుగా విభజించగా, ఒకటి నల్లగండ్ల డివిజన్‌గా, మరొకటి గచ్చిబౌలి డివిజన్‌గా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ మార్పులకు అనుగుణంగా పార్టీ నిర్మాణం మరింత బలోపేతం చేయాలని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్, మాజీ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, స్వామి గౌడ్,అనిల్ గౌడ్, రవీందర్ రెడ్డి, నరసింహారావు, నందు,నరేందర్ ముదిరాజ్, సురేందర్,సురేష్, అశోక్, శ్యామ్ యాదవ్, రాకేష్, సంజీవ్, వరలక్ష్మి ధీరజ్, ఇందిరా,వరలక్ష్మి,ఉదయలక్ష్మి, అసవరి, దుర్గారామ్, సామ్రాట్, తిరుపతి, అరుణ్, శ్రీను, రాజు, గోవింద్, యాదయ్య, ప్రకాశ్, సామ్రాట్ గౌడ్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆమనగల్లు ప్రజలకు కృతజ్ఞతలు..!

## సర్పంచ్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా

## ఉప సర్పంచ్ మెరుగు షాలీమ్ రాజు



వేములపల్లి, డిసెంబర్ 17, మన సాక్షి:

నా గెలుపుకు ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని... వారి అడుగుజాడల్లో పనిచేస్తానని ఆమనగల్లు ఉపసర్పంచ్ మెరుగు షాలిము రాజు అన్నారు. బుధవారం స్థానికంగా మాట్లాడారు. ఆమనగల్లు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పదవికి సహకరించిన సర్పంచ్ పిల్లల సందీప్ ,వార్డ్ మెంబర్లకు, పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాల బలంతో నా గెలుపు సుసాధ్యమైందని అభిప్రాయపడ్డారు. 9 వార్డ్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తానని తెలిపారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల సంక్షేమమే నా లక్ష్యం అని తెలిపారు. అదేవిధంగా తన గెలుపు కోసం కష్టపడిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మెరుగు అరుణ్ కుమార్ మాట్లాడుతూ..తమ్ముడు శాలెం రాజు ఉప సర్పంచ్ పదవికి సహకరించిన పిల్లల సందీప్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఆయన వెంట మెరుగు వెంకన్న, యాపేత్, కుమార్,నరేష్ తదితరులు ఉన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



వెల్దండ, డిసెంబర్ 17,మన సాక్షి:

మండల పరిధిలో మత్స్యశాఖ పంపిణీ చేసిన 50 వేల చేప పిల్లలను బుధవారం మత్స్యకార సొసైటీ జిల్లా డైరెక్టర్ కాసారపు వెంకటయ్య ముదిరాజ్, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కొండకత్వ చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ ఉపాధ్యక్షుడు అన్యపు వెంకటేష్, మండల ముదిరాజ్ అధ్యక్షులు బాదేపల్లి మల్లయ్య, గ్రామ ఉపసర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, వార్డు సభ్యులు పురుషోత్తం, కిస్టాల్, మల్లయ్య, నిరంజన్, రషీద్, భరత్, శ్రీనివాస్, నిరంజన్, శివ ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



వెల్దండ,డిసెంబర్ 17,మన సాక్షి:

వెల్దండ మండల కేంద్రానికి చెందిన గంగాపురం పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడ్, మృతుని కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, మారేపల్లి శ్రీను,రంగనాథం,రమేష్,పురుషోత్తం, మట్ట నాగేశ్వర్, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, బడక రామకృష్ణ, శేఖర్, మల్లేష్, రాజు, భరత్ గౌడ్, ఎండి బాబా, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిగూడెం గ్రామాన్ని.. ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా..!

వేములపల్లి, డిసెంబర్ 17, మన సాక్షి:



లక్ష్మీదేవిగూడెం గ్రామ అభివృద్ధికి.. బాటలు వేస్తూ ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని సర్పంచ్ ఎలికెట్టి భరత్ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పై తనపై విశ్వాసం ఉంచి గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ..నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సహకారంతో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తానని తెలిపారు. నేను గ్రామ పంచాయతీలో ప్రజలందరిని పార్టీ బేధం లేకుండా తన దగ్గరికి వచ్చిన ఏ సమస్య అయినా పార్టీలకతీతంగా పనిచేస్తానని తెలియజేశారు. తనకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అంతేగాక ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా పాటుపడి గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని తెలిపారు.

# గొడకొండ్లలో ఇండిపెండెంట్ అభ్యర్థి 837 ఓట్లు మెజార్టీ

చింతపల్లి. డిసెంబర్ 17,మన సాక్షి:



చింతపల్లి మండలంలో జరిగిన మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన గొడకొండ్ల గ్రామం నుండి భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా కాశగోని వెంకటయ్య సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. గొడ కొండ్ల గ్రామంలో 4,821 ఓటర్లు కలిగి ఉండగా ఇందులో పోల్ అయినవి 4,097కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఉంగరం గుర్తుకు 1173 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి బ్యాట్ గుర్తుకు1013 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన కత్తెర గుర్తుకు1911 ఓట్లు పోలయ్యాయి. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కాశగోని వెంకటయ్య 837 ఓట్ల మెజార్టీతో ఆదిక్యం సాధించారు. అత్యధిక ఓట్లు సాధించ సర్పంచ్ కాశగోని వెంకటయ్యకు ఓటు అందించిన గొడకొండ్ల గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అత్యధిక మెజార్టీ సాధించిన వెంకటయ్య మాట్లాడుతూ తనపై గ్రామ ప్రజలు నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారు పేర్కొన్నారు.

# రిలే నిరాహార దీక్షా శిబిరాలకు సంపూర్ణ మద్దతు

రామసముద్రం,డిసెంబర్ 17,మన సాక్షి:




అన్నమయ్య జిల్లా బుధవారం ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కలపాలని, లేనిపక్షంలో రాజంపేట కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఒంటిమిట్ట మరియు సిద్ధవటం సంబంధించిన రిలే నిరాహార దీక్షా శిబిరాలను సందర్శించి తన సంపూర్ణ మద్దతును ప్రకటించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేసిన తెదేపా రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు .ఈ దీక్షలో పాల్గొన్నా నాయకులు,అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# లక్షలాదిమంది గిరిజనులు ఉపాధికి దూరమయ్యే ప్రమాదం..!

**మిర్యాలగూడ, డిసెంబర్ 17, మన సాక్షి:**



కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ 2025 పేరుతో నూతన బిల్లును పార్లమెంటులో ఆమోదం కోసం పెట్టడాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్ తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయం వలన తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది గిరిజనులు ఉపాధికి దూరమై వలసలు వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేని సమయాల్లో ఉపాధి చూపాలని పేదలు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు,దళితులు ఐక్యంగా వామపక్షాలు, గిరిజన,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై పోరాడి 2005 లో ఉపాధి హామీ చట్టాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టం వలన గత మూడు దశాబ్దాలుగా కోట్లాదిమంది పేదలు, గిరిజనులు, దళితులు, వ్యవసాయ కార్మికుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఎంతగానో దోహదం చేసిందని అన్నారు. రాష్ట్రంలో గిరిజన గూడేలు, తండాలలో పనులు లేక సుదూర రాష్ట్రాలకు వలసలు వెళ్లే దుస్థితిని ఉపాధి హామీ చట్టం కొంతవరకు నివారించగలిగిందన్నారు. ఈ చట్టాన్ని పట్టణాల్లో సైతం అమలు చేయాలనే డిమాండ్లు వస్తున్న క్రమంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అని ధ్వజమెత్తారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లును వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, లక్ష్మణ్, శేఖర్, రవి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన స్థానిక ఎన్నికలు..!



**చింతపల్లి,డిసెంబర్ 17,మన సాక్షి:**

చింతపల్లి మండలంలో 36 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 4 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. బుధవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 32 గ్రామ పంచాయతీల గాను మండలంలోని మొత్తం ఓటర్లు 42 654 ఓటర్లు కలిగి ఉన్నారు. అందులో పురుషులు 21 227, వీరిలో 19 180 పురుషులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు21421 ఓట్లు కలిగి ఉండగా,19204 తమ ఓటు హక్కును సద్వినియోపరుచుకున్నారు. మొత్తం 38384 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా 15 మంది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు, గెలపొందగా, బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన 12 మంది అభ్యర్థులు గెలుపొందారు.1 కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి, 4 ఇండిపెండెంట్ అభ్యర్థులుఎన్నికల బరిలో నిలిచి విజయాలు సాధించారు. ఇందులో మండలంలోని గొడకొండ్ల గ్రామ పంచాయతీలో ఇండిపెండెంట్ గా నిలబడిన కాశగోని వెంకటయ్య చింతపల్లి మండలంలోని 837 ఓట్లతో గెలుపొంది అధికార కాంగ్రెస్ పార్టీపై ఘన విజయం సాధించారు.



గొల్లపల్లిలో తన ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి..

## గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై సీరియస్

### వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడం దారుణం

### దీనిపై కలెక్టర్లు దృష్టి పెట్టాలన్న సిఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 17:** జిల్లా కలెక్టర్ల సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడంపై మండిపడ్డారు. దీనిని ఎవ్వరూ అలసుగా తీసుకోవడానికి వీలు లేదన్నారు. గత ఏడాదికి సంబంధించి ప్రతి ఒక్కరి అటెండెన్స్ తన వద్ద ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఒక గంట రాలేదు, ఒక రోజు రాలేదు.. అత్యవసరం అయితే ఓకే అని తెలిపారు. ఫీల్డ్ విజిట్‌కి వెళ్లితే ఆ విషయాన్ని ముందుగా కార్యాలయ సిబ్బందికి తెలియజేయాల్సి ఉందన్నారు. అలవాటుగా విధులకు రాకుండా ఎవరు ఉంటున్నారో వారిని గైడ్ చేయాల్సి ఉందని చెప్పారు. అప్పటికి వారు సెట్ కాకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాంటి వారిపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని చెప్పారు. అలవాటుగా మారితే చూస్తే ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. వారి అటెండెన్స్‌ను పర్యవేక్షించాలంటూ జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. మనం ఏ పనిచేస్తున్నా వివరాలు సమగ్రంగా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. అనుకున్న సమయానికి లక్ష్యాలు నెరవేరేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. పలు అంశాలపై కలెక్టర్లకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. నిరంతరం నేర్చుకునే పనిలోనే ఉండాలి. మంచి ఆలోచన ఎవరు ఇచ్చినా స్వీకరిద్దాం. చేసే పనిలో బాధ్యత, జవాబుదారీతనం ఉండాలి. మెరుగైన ఫలితాలు వచ్చే వాటికి ప్రాధాన్యత ఇస్తున్నా. నిర్దేశిరచిన లక్ష్యాలకు అనుగుణంగా ఎలా పనిచేస్తున్నాం అనేది ముఖ్యం. మనం చేసే పని వల్ల ప్రజలు మనతో కలిసి వస్తున్నారా? లేదా? అనేది గమనించాలి. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా కోర్టు కేసులను దాటుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం. అంతకుముందు డీఎస్సీ

పెట్టాం.. దానికి కూడా ఇలాగే గందరగోళం సృష్టించారు. బాధ్యత కలిగిన ప్రభుత్వమంటే అధికారాలు దుర్వినియోగం కాదు.. సద్వినియోగం కావాలి. అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందించే ప్రయత్నం చేస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. ఇకపోతే పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయాలని దిశానిర్దేశర చేశారు. గత ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ.. దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్న సీఎం.. దీనిని తిరిగి గేరప్ చేసి అగ్ర స్థానానికి చేర్చాలని అన్నారు. రూ.70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు

## కంగ్టిలో గెలిచిన సర్పంచ్లు వీరే..!

**కంగ్టి, డిసెంబర్ 17, మన సాక్షి :**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు ఇచ్చిన తీర్పు .. పలువురు అభ్యర్థులను విజయతీరాలకు చేర్చింది. మరి కొందరిని విషాదంలోకి నెట్టింది. బుధవారం కంగ్టి మండలంలో తుది విడతలో జరిగిన ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులను ఓటుతో ఎన్నుకున్నారు. మండలంలో 33 గ్రామ పంచాయతీలలో రెండు సర్పంచులు ఏకగ్రీవైంది. 31 గ్రామపంచాయతీల్లో బుధవారం ఎన్నికలు జరిగాయి.

1, కంగ్టి కృష్ణ ముదిరాజ్ ( బీఆర్ఎస్ )
2,తడ్కల్ ఎలిశాల సుగుణ మల్లారెడ్డి ( కాంగ్రెస్)
3, ముర్కుంజాల్ సారంగి అనూష ( బిఆర్ఎస్ )
4, ఘనపూర్,కూరాకుల శ్వేత ( బిఆర్ఎస్ )
5, గాంధీనగర్,లక్ష్మి ( కాంగ్రెస్ )
6, బాన్సువాడ జార సౌజన్య,( బిఆర్ఎస్ )
7, సాధు తండా రాథోడ్ జైరాం ( కాంగ్రెస్ )
8, దామరగిద్దా హనుమంతు,( కాంగ్రెస్ )
9, జమ్గి (కే) రెహానా బేగం,( కాంగ్రెస్ )
10,ఎడ్లరెగడి తండా లంబడి ఇరికి బాయి ( బిఆర్ఎస్ )
11,చాప్టా ( బీ) రాథోడ్ మోతీబాయి ( బిఆర్ఎస్ )
12, జమ్గి ( బీ) చిట్టెపు దత్తు రెడ్డి ( కాంగ్రెస్ )
13,చాప్టా ( కే) శివాజీ రావు ( కాంగ్రెస్ )
14, చౌకన్ పల్లి,సంతోష్ దేశముఖ్ ( బిఆర్ఎస్ బిజెపి ) మద్దతుతో మద్దతుదారులు సర్పంచ్ లుగా గెలిచి తమ సత్తా చాటుకున్నారు.











## చింతపల్లిలో విజయం సాధించిన సర్పంచులు వీరే...




**చింతపల్లి,డిసెంబర్ 17,మన సాక్షి:**

చింతపల్లి మండలంలో జరిగిన మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీలో ఓటర్లు ఇచ్చిన తీర్పుతో విజయం సాధించిన అభ్యర్థన వివరాలు. మండలంలో 34 గ్రామపంచాయతీ ల కు గాను 4 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా, 32 గ్రామ పంచాయతీలకు బుధవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో ఓటర్లు ఇచ్చిన తీర్పు కొందరు కంటతడి పెట్టగా, మరికొందరు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీల వారిగా గెలుపొందిన అభ్యర్థులు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు..














## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

### సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది
### ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17(ఆర్ఎన్ఎ):** ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుక్షాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు.

ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

# హిట్ కాంబో రిపీట్



దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా ' వారణాసి ' చిత్రంపై అంచనాలు రోజు రోజుకు పెరుగు తున్నాయి. రాజమౌళి సినిమా అంటేనే ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొనడం సహజం. అందులోనూ తొలిసారి మహేష్‌బాబుతో ఆయన చేస్తున్న ప్రాజెక్ట్ కావడంతో ఈ సినిమాపై అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక దృష్టి పడింది.

అసలు విషయానికి వస్తే 'వారణాసి'కి సంబంధించిన మరో కీలక అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాలో మహేష్‌బాబు తండ్రి పాత్ర అత్యంత కీలకంగా ఉండబోతుందని సమాచారం. ఈ పాత్ర కోసం పలువురు సీనియర్ నటులతో లుక్ టెస్టులు నిర్వహించిన రాజమౌళి చివరకు ప్రకాష్‌రాజ్‌ని ఫిక్స్ చేశారని తెలుస్తోంది. అధికారిక ప్రకటన ఇంకా రాలేదుగానీ ప్రకాశ్ రాజ్ ఇప్పటికే షూటింగ్ లొకేషన్‌లో అడుగుపెట్టారని, ఆయనపై కొన్ని ముఖ్యమైన సన్నివేశాల చిత్రీకరణ కూడా మొదలైందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో "మహేష్ తండ్రిగా ప్రకాశ్ రాజ్" అన్న వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ కాంబినేషన్‌కు ఉన్న ట్రాక్ రికార్డ్ అభిమానులను మరింత ఉత్సాహపరుస్తోంది. గతంలో ఒక్కడు, పోకిరి, అతడు, అర్జున్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, దూకుడు వంటి సినిమాల్లో మహేష్‌బాబు ప్రకాశ్ రాజ్ కలిసి నటించారు. ముఖ్యంగా దూకుడు, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రాల్లో ప్రకాశ్ రాజ్ మహేష్‌కు తండ్రిగా కనిపించి బలమైన ఎమోషన్‌ను పండించారు. ఇప్పుడు అదే రిలేషన్‌షిప్ మరోసారి రాజమౌళి స్కేల్‌లో రూపుదిద్దుకోబోతుందంటే అభిమానుల్లో సహజంగానే ఆనందం కనిపిస్తోంది. "హిట్ కాంబినేషన్ రీటర్న్స్" అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి.మొదట్లో మహేష్ తండ్రి పాత్రకు మాధవన్ పేరు వినిపించింది. కానీ ఆ వార్తల్లో నిజం లేదని, మాధవన్ ఈ సినిమాలో మరో కీలకమైన మైథాలజికల్ టచ్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని సమాచారం.

ఇక కథ పరంగా చూస్తే, మహేష్‌బాబు ఈ చిత్రంలో ఐదు విభిన్న పాత్రల్లో కనిపించనున్నాడన్న ప్రచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. మహేశ్‌ని రాముడిగా చూపించబోతున్నట్లు రాజమౌళి ఇప్పటికే ప్రకటించారు.

# ఇలా దొరికిపోయావ్ ఏంటి దేవిశ్రీ..



ఓజీ.. ఓజీ.. ఇప్పుడు ఎక్కడ విన్నా ఇదే పేరు వినిపిస్తోంది. ఈ సినిమాకి ఉన్న హైప్ చూస్తుంటే.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరియర్‌లోనే హయ్యెస్ట్ వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకూ పవన్ కళ్యాణ్ స్టార్ హీరో రేంజ్ అనుభవించినా.. స్టార్ హీరోల లిస్ట్‌లో ఉన్నా.. లెక్కల పరంగా చూస్తే కలెక్షన్ల విషయంలో వెనుకపడే ఉన్నారు. ఆ విషయాన్ని మనం చెప్పడం కాదు.. స్వయంగా ఆయనే ఒప్పుకున్నమాట. నా సినిమాలు పెద్దగా ఆడవు.. మిగతా హీరోలతో నేను పోటీ పడలేను అని. కానీ ఈసారి ఓజీ చిత్రంతో బాక్సాఫీస్ బద్దలవ్వడం అయితే ఖాయంగా కనిపిస్తోంది.

సెప్టెంబర్ 25న ఈ సినిమా సింగిల్‌గా రిలీజ్ అవుతోంది. పోటీలో ఉంటుందనుకున్న బాలకృష్ణ అఖండ 2 వాయిదా పడటంతో ఓజీ రూ.200 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇదే జరిగితే.. పవన్ కళ్యాణ్ తొలిసారి రూ.200 కోట్లను కొల్లగొట్టినట్టే. ఓజీ ఫస్ట్ లుక్స్ మొదలు.. గ్లింప్స్, టీజర్, సాంగ్స్ ఇలా ప్రతిదీ హైప్‌ని పెంచేదిగానే ఉంది. ఇంతవరకూ అంతా బాగానే ఉంది కానీ.. ఎప్పుడైతే ఒక సినిమాపై విపరీతమైన అంచనాలతో థియేటర్స్‌కి వెళ్లామో.. అక్కడ అంతకుమించిన అద్భుతం జరిగితేనే మనం పైన అనుకున్న లెక్కల్ని దాటగలం. ఏమాత్రం తేడా వచ్చినా కూడా అంచనాలు తలకిందులౌతాయి అనడంలో సందేహం లేదు.

ఎందుకంటే ఒక సినిమాకి హైప్ రావడం అనేది ఎంత ముఖ్యమో.. ఓవర్ హైప్ వచ్చినా కూడా అంతే ప్రమాదం. గతంలో వచ్చిన ఓవర్ హైప్ చిత్రాలే వీటికి ఉదాహరణలు. ఆంధ్రావాలా, అజ్ఞాతవాసి, సాహో, స్పైడర్.. నిన్నగాక మొన్న వచ్చిన కూలీ ఈ సినిమాలన్నీ ఓవర్ హైప్‌తో రిలీజ్ అయ్యి.. బొక్కబోర్లా పడ్డ చిత్రాలే. అయితే అన్ని సినిమాలూ ఇలాగే అవుతాయని చెప్పలేం కానీ.. మిగతా సినిమాల సంగతి పక్కనపెట్టి.. పవన్ కళ్యాణ్ గత చిత్రాలను చూసినా కూడా ఓవర్ హైప్ వల్ల ఇమేజ్ పెరగడం కంటే డ్యామేజ్ అయిన సందర్భాలే ఎక్కువ.

పవన్ కళ్యాణ్ కెరియర్‌లో జల్సా, అత్తవారింటికి దారేది చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలిచాయి. ఈ రెండు సినిమాలకు దర్శకత్వం వహించింది ఆయన మిత్రుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఖుషీ హిట్ తరువాత.. జానీ, గుడుంబా శంకర్, బాలు, బంగారం, అన్నవరం.. వరుసగా వచ్చిన ఈ చిత్రాలన్నీ ఫ్లాప్‌లే. ఇలాంటి తరుణంలో పవన్ కళ్యాణ్ పని ఇక అయిపోయిందిలే అనుకున్న నేపథ్యంలో ట్రబుల్ షూటర్‌గా వచ్చిన త్రివిక్రమ్.. పవన్ కళ్యాణ్‌కి 'జల్సా' చిత్రంతో ఉపశమనం ఇచ్చారు. ఆ తరువాత మళ్లీ.. పులి, తీన్ మార్ వంటి ఫ్లాప్‌లు, గబ్బర్ సింగ్ హిట్.. కెమెరామెన్ గంగతో రాంబాబు ఫ్లాప్.. ఇలా పడుతూ లేస్తూ సాగుతున్న పవన్ కళ్యాణ్ కెరియర్‌లో 'అత్తారింటికి దారేది' అనే సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ని ఇచ్చారు త్రివిక్రమ్.

# రిలీజ్ డేట్ ఫిక్స్..



మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా సంక్రాంతి బరిలోకి దిగుతోంది. ఇందులో విక్టరీ వెంకటేష్ స్పెషల్ క్యామియోలో కనిపించనున్నారు.ఇందులో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా.. విక్టరీ వెంకటేష్ స్పెషల్ క్యామియోలో కనిపించ బోతున్నారు. 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి తీసుకురావాలనే టార్గెట్ పెట్టుకొని షూటింగ్ చేస్తున్నారు. అయితే ఏ తేదీకి థియేటర్లలో విడుదల చేస్తారనేది మేకర్స్ ప్రకటించలేదు. ఈ సస్పెన్స్ కి తెర దించుతూ తాజాగా రిలీజ్ డేట్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేశారు.'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాని సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ కోసం గ్రాండ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా లాంచ్ చేసిన చిరంజీవి పోస్టర్ మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది.

సంక్రాంతి పండక్కి బాక్సాఫీస్ దగ్గర తీవ్ర పోటీ నెలకొంది. జనవరి 9న 'ది రాజాసాబ్', 'జన నాయకుడు' సినిమాలు రానున్నాయి. జనవరి 14న 'అనగనగా ఒక రాజు', 'నారీ నారీ నడుమ మురారి', 'పరాశక్తి' చిత్రాలు విడుదల కానున్నాయి. ఇప్పుడు 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం జనవరి 12వ తేదీని లాక్ చేశారు. వీటి మధ్యలో 'భర్త మహాశయులకి విజ్ఞప్తి' సినిమా రిలీజ్ కానుంది.

# జేమ్స్ కామెరూన్ మాస్ వార్నింగ్

హాలీవుడ్‌లో విజువల్ వండర్స్‌కు మరో పేరు జేమ్స్ కామెరూన్ . ఆయన దర్శకత్వంలో రూపొందిన సినిమాలు అంటే ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన అంచనాలు ఏర్పడటం సహజం. ముఖ్యంగా 'అవతార్' ఫ్రాంచైజీకి ఉన్న క్రేజ్ గురించి





ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2009లో విడుదలైన 'అవతార్' సినిమా ప్రపంచవ్యాప్తంగా సంచ లన విజయాన్ని నమోదు చేసి బాక్సాఫీస్ చరిత్రనే మార్చేసింది.

ఆ తర్వాత 2022లో వచ్చిన రెండో భాగం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' కూడా అదే స్థాయిలో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. భాష, దేశం, ప్రాంతం అనే తేడా లేకుండా ఈ రెండు సినిమాలు రికార్డు స్థాయి వసూళ్లను సాధించాయి. ఇప్పుడు ఈ సిరీస్‌లో మూడో భాగంగా తెరకెక్కిన ' అవతార్: ఫైర్ అండ్ యాష్ ' డిసెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.

జేమ్స్ కామెరూన్ పండోరా ప్రపంచంలో మరో కొత్త కోణం, సరికొత్త విలన్, మరింత భారీ విజువల్స్ ను చూపించబోతున్నాడనే వార్తలతో ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అదరగొట్టిన ఆది పినిశెట్టి




నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ 2' థియేటర్లలో బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకుపోతోంది. బాలయ్య రుద్ర తాండవం, హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో తాంత్రికుడి పాత్రలో నటించిన ఆది పినిశెట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అతని లుక్, ఆహార్యం, స్క్రీన్ ప్రెజెన్స్ థియేటర్లలో గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. అయితే ఈ పాత్రకు మొదట దర్శకుడు బోయపాటి శ్రీను మంచు మనోజ్‌ను సంప్రదించారని సమాచారం. ఇతర కారణాలతో ఆయన ఈ సినిమాను చేయలేకపోవడంతో ఆ పాత్ర ఆది పినిశెట్టికి చేరింది.

ఎన్నో అడ్డంకులు, వాయిదాల మధ్య ఎట్టకేలకు నందమూరి బాలకృష్ణ నటించిన ' అఖండ 2 ' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచేఈ చిత్రంలో బాలయ్యతో పాటు కీలక పాత్రలు పోషించిన నటీనటులు కూడా మంచి మార్కులు కొట్టేస్తున్నారు. సంయుక్త మేనన్‌తో పాటు కబీర్ దుహాన్ సింగ్, సాస్వత ఛటర్జీ, పూర్ణ వంటి వారు తమ తమ పాత్రలకు న్యాయం చేశారు. అయితే వీరిలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది విలన్ పాత్రలే. సినిమాలో పలువురు ప్రతినాయకులు ఉన్నప్పటికీ, తాంత్రికుడి పాత్రలో నటించిన ఆది పినిశెట్టి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. అతని లుక్, ఆహార్యం, స్క్రీన్ ప్రెజెన్స్ థియేటర్లలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది అన్న మాట వినిపిస్తోంది. ఆది పినిశెట్టి పోషించిన తాంత్రికుడి పాత్ర సినిమాకు ప్రధాన బలంగా మారిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

అతని పాత్ర వచ్చే ప్రతిసారీ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్స్ కలిసి గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉన్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రను ఆది ఎంతో సహజంగా, డేంజరస్‌గా మలిచాడని ప్రశంసలు అందుకుంటున్నాడు. బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా బాలయ్య రుద్ర తాండవాన్ని తలపించే యాక్షన్ సీక్వెన్సులు థియేటర్లను దద్దరిల్లేలా చేస్తున్నాయి. పవర్‌ఫుల్ డైలాగ్స్, భారీ ఫైట్స్, మాస్ ఎలివేషన్లు అభిమానులను పండగ మూడ్‌లోకి నెట్టేశాయి. బోయపాటి శ్రీను తన స్టైల్‌కు తగ్గట్టుగా మాస్, ఆధ్యాత్మికత, యాక్షన్‌ను మేళవిస్తూ ఈ సినిమాను తెరకెక్కించాడన్న ప్రశంసలు వినిపిస్తున్నాయి. విడుదలైన వెంటనే థియేటర్ల వద్ద హౌస్‌ఫుల్ బోర్డులు, అభిమానుల సంబరాలు కనిపించడం సినిమాకు వస్తున్న రెస్పాన్స్‌ను స్పష్టంగా చూపిస్తోంది.

# పాతికేళ్లుగా ఆనందంగా లేను




బాలీవుడ్‌లో దశాబ్దాలుగా స్టార్ హీరోగా కొనసాగుతోన్న సల్మాన్ ఖాన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మాస్ ఎంటర్‌టైనర్‌లతో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే సినిమాలతో ఆయన ఒక ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని సంపాదించుకున్నారు. కెరీర్ ఆరంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో బ్లాక్‌బస్టర్లు, సూపర్‌హిట్లు ఇచ్చిన సల్మాన్, నటుడిగా మాత్రమే కాకుండా స్టార్‌డమ్‌కు నిర్వచనంగా మారిపోయారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 2020లో తూర్పు లద్దాక్ సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఉద్రిక్త పరిస్థితుల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. దేశభక్తి, సైనికుల త్యాగం, సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం సల్మాన్ కెరీర్‌లో మరో ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు.

సౌదీ అరేబియాలో నిర్వహించిన 'రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్'కు హాజరైన సల్మాన్‌ఖాన్ అక్కడ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్‌మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. వేదికపై మాట్లా డిన ఆయన తన వ్యక్తిగత జీవితం గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. "గత పాతికేళ్లుగా నేను బయట ప్రశాంతంగా డిన్నర్ చేయలేదు. ఇల్లు, షూటింగ్ లొకేషన్, ఎయిర్‌పోర్టుల మధ్యే నా జీవితం సాగిపోయింది. మీకు తెలియని విషయం ఏంటంటే, నేను మీరు అనుకున్నంత ఆనందంగా ఉండను" అంటూ సల్మాన్ భావోద్వేగానికి లోనయ్యారు. స్టార్‌డమ్ వెనుక దాగి ఉన్న ఒంటరితనం, ఒత్తిడిని ఆయన మాటల్లో స్పష్టంగా వ్యక్తం చేశారు.

ఇంకా మాట్లాడుతూ తన జీవితంలో ఎదురైన నష్టాలను కూడా గుర్తుచేశారు. "నా ప్రాణ స్నేహితుల్ని చాలామందిని కోల్పోయాను. ఇప్పుడు నిజంగా 'నా వాళ్లు' అని చెప్పుకునే నలుగురు మాత్రమే మిగిలారు" అని చెప్పినప్పుడు వేదికపై ఉన్నవారంతా మౌనంగా ఉండిపోయారు. ఈ వ్యాఖ్యలు అభిమానులను కూడా భావోద్వేగానికి గురి చేశాయి. అంతేకాదు, తన నటనపై కూడా సల్మాన్ స్వయంగా సరదాగా, కొంత బాధతో కూడిన వ్యాఖ్యలు చేశారు. "నేను పెద్ద స్టార్ కావచ్చు కానీ గొప్ప నటుడ్ని కాదు. తోచినట్టు నటిస్తాను. ఎమోషనల్ సీన్స్‌లో నేను ఏడిస్తే ప్రేక్షకులు నవ్వుతారు" అంటూ తనపై తానే సెటైర్ వేసుకున్నారు.

అయితే సల్మాన్ చేసిన ఈ వ్యాఖ్యలకు అభిమానుల నుంచి భిన్నమైన స్పందన వస్తోంది. సోషల్‌మీడియాలో ఆయనను సమర్థిస్తూ అనేక పోస్టులు వైరల్‌గా మారాయి. "మీరు అలా మాట్లాడటం సరైంది కాదు. తెరపై మీరు బాధపడితే మేమూ భావోద్వేగానికి లోనవుతాం" అంటూ అభిమానులు రాస్తున్నారు. మరికొందరు "మీరు గొప్ప నటుడే అన్నది 'భజరంగీ భాయిజాన్' సినిమా చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది" అంటూ గుర్తు చేస్తున్నారు. సల్మాన్ సినిమాల్లోని భావోద్వేగ సన్నివేశాలు కోట్లాది మంది ప్రేక్షకుల హృదయాలను తాకాయని అభిమానులు చెబు తున్నారు. మొత్తానికి రెడ్ సీ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై సల్మాన్‌ఖాన్ చేసిన ఈ ఎమోషనల్ కామెంట్స్ ఆయన స్టార్ ఇమేజ్‌కు మరో కోణాన్ని చూపించాయి. ఎంతటి స్టార్‌డమ్ ఉన్నా, లోపల మాత్రం ఒక సాధారణ మనిషిగా ఉన్న సల్మాన్ మనస్తత్వం ఈ మాటల్లో ప్రతిబింబించిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'తో ఆయన మరోసారి ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తారా అన్న ఆసక్తి ఇప్పుడు మరింత పెరిగింది.

# పుష్ప-2 రికార్డును బ్రేక్ చేసిన 'ధురంధర్'



రణవీర్ సింగ్ నటించిన లేటెస్ట్ మూవీ 'ధురంధర్'. ఆదిత్యధర్ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ లో సారా అర్జున్ హీరోయిన్ గా నటించింది. ఆర్.మాధవన్, అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. రోజు రోజుకూ కలెక్షన్స్ పెంచుకుంటూ పోతోంది. ఈ క్రమంలో తాజాగా ఈ చిత్రం ఓ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది.

'ధురంధర్' సినిమా డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రిలీజయింది. మూడు రోజుల్లో రూ. 100 కోట్ల క్లబ్ లో చేరింది. డిసెంబర్ 11 నాటికి రూ.252 కోట్లకు పైగా నెట్ కలెక్షన్స్ రాబట్టినట్లు ట్రేడ్ వర్గాలు వెల్ల డించాయి. నిన్న శుక్రవారం ఒక్క రోజే రూ.34.70 కోట్ల వసూళ్లు రాబట్టినట్లు పేర్కొ న్నారు. అంతేకాదు రెండో శుక్రవారం నాడు 'పుష్ప 2: ది రూల్', 'ఛావా', 'యానిమల్', 'గదర్ 2', 'బాహుబలి 2' చిత్రాలను క్రాస్ చేసి, సరికొత్త రికార్డు సృష్టించిందని అంటున్నారు 'పుష్ప 2' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచనాలు సృష్టించిందో మనం చూశాం. అత్యధిక గ్రాస్ వసూలు చేసిన చిత్రంగా ఇండియన్ ఇండస్ట్రీ రికార్డ్ క్రియేట్ చేసింది. రూ.800 కోట్లకు పైగా నెట్ తో హిందీలో హయ్యెస్ట్ కలెక్షన్స్ సాధించిన మూవీగా చరిత్ర తిరగరాసింది. ఇక రెండో శుక్రవారం హిందీలో రూ. 27.50 కోట్లు కలెక్ట్ చేయగా.. ఇప్పుడు 'ధురంధర్' సినిమా దాన్ని అధిగమించినట్లు తెలుస్తోంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.